


# నైపుణ్యం తోనే.. విజయ శిఖరం

- ❑ భాస్కర్ ఇంజనీరింగ్‌లో ఘనంగా టెక్నో ఫెస్ట్
- ❑ ప్రతిభా వంతులకు ఉద్యోగ సోపానాలు




**హైదరాబాద్ మార్చి 8 నవభూమి ప్రతినిధి:** భాస్కర్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థుల ప్రతిభకు మెరుగులు దిద్దేందుకు కళాశాల యాజమాన్యం పలు రకాల నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు తరుచూ నిర్వహిస్తోంది. ఈ క్రమంలో ఇంజనీరింగ్ విద్యార్థులలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పట్ల మరింత ఆసక్తిని రగిలించేందుకు టెక్నో సాగా పేరుతో టెక్నికల్ ఫెస్ట్ ఇటీవల నిర్వహించింది. అధ్యాపక బృందం, విద్యార్థుల సంయుక్త భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ ఫెస్ట్ విద్యార్థులలో దాగి ఉన్న అద్భుతమైన ప్రతిభను వెలికి తీసింది. కళాశాల ఆడిటోరియంలో అత్యంత సమర్థంగా నిర్వహించిన ఈ ఫెస్ట్ ద్వారా ఇంజినీరింగ్ విద్యార్థుల ప్రతిభా పాటవాలు నలుచెరుగులా పాకాయి. శనివారం ఉదయం 11:00 గంటలకు ప్రారంభమైన టెక్నో సాగా ఫెస్ట్ కు విద్యార్థుల నుంచి అపూర్వ స్పందన లభించింది. తాజా ట్రెండింగ్ టెక్నాలజీ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం, వారి నైపుణ్యాలను ప్రదర్శించ డానికి వారిని ప్రోత్సహించడం టెక్నో సాగా లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు, పరిశ్రమ నిపుణులు సమావేశమై, ఆలోచనలను మార్పిడి చేసుకోవడానికి ఈ ఫెస్ట్ దోహద పడింది. విద్యార్థులు సాంకేతిక రంగంలో సంచలనాత్మక ఆవిష్కరణలను ప్రదర్శించడానికి టెక్నో సాగా ముఖ్య వేదికగా నిలిచింది. విద్యార్థులు సుసంపన్నమైన సాంకేతిక పరిజ్ఞానానికి, ఆధునికతను మేళవించి ఉన్నతమైన ఉద్యోగ అవకాశాల కల్పనకు టెక్నోసాగా రాచబాటను ఏర్పరిచింది. సిఎంఆర్ టెక్నికల్ క్యాంపస్‌లో ఘనంగా సాగిన ఈ టెక్నోసాగా ఆద్యంతం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్. జే. నరసింహా రావు ప్రత్యేక పర్యవేక్షణలో కొనసాగింది. సాంకేతిక రంగంలో తలమానికంగా నిలిచే అనేక నూతన ఆవిష్కరణలు ప్రదర్శించిన భాస్కర్ ఇంజనీరింగ్ విద్యార్థులకు అన్నింటా ప్రశంసలు దక్కాయి. టెక్నో సాగా లో మూడు ఉత్తేజకరమైన అంశాలు చోటు చేసుకున్నాయి. పోస్టర్ ప్రజెంటేషన్‌లు, ప్రాజెక్ట్‌ఎక్స్‌పో మరియు వెబ్ క్రాఫ్టర్లు ఈ ఉత్సవంలో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల సాంకేతిక భాగస్వామ్యం అమూల్యమైన దృక్పథాలను అందించింది. సాంకేతిక రంగంలో.. విద్యార్థులు తమ వంతుగా స్థిరమైన భవిష్యత్తుకు, తమదైన పునాది వేసుకోవడానికి టెక్నో సాగా ఫెస్ట్ చురుకైన పాత్రను పోషించడమే కాక, విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో మరింత సుసంపన్నం చెందడానికి ప్రేరణగా నిలిచింది.

# బీహెచ్‌ఈఎల్‌లో మహిళా ఉద్యోగుల వాకథాన్

- ❑ పాల్గొన్న ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు కెబి రాజా, శ్రీనివాసరావు
- ❑ నలుగురు మహిళా మేనేజర్లకు "షీరో" అవార్డు






**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 8:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బీహెచ్‌ఈఎల్ రామచంద్రపురం యూనిట్‌లో శనివారం వాకథాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్.పి.ఇ.పి. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కెబి రాజా, పి.ఇ. అండ్ ఎస్.డి. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వై.శ్రీనివాసరావు, జనరల్ మేనేజర్లు, పలు విభాగాల అధిపతులు, సీనియర్ అధికారులు, సిఐఎస్ఎఫ్ కమాండెంట్, విప్స్ కమిటీ సభ్యులు, మహిళా ఉద్యోగులు, ఇతర అధికారులు అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు సభను ఉద్దేశించి ప్రసంగించి మహిళా ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. వాకథాన్ కార్యక్రమంతో పాటు భెల్ జనరల్ హాస్పిటల్‌లో నిర్వహించిన మరో కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు కె.భరనీధర్ రాజా, వై.శ్రీనివాసరావు, హెచ్‌ఆర్, టిఎ, సి అండ్ పిఆర్, మెడికల్ జనరల్ మేనేజర్ డాక్టర్ సంధ్యా కర్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అలోక్ కుమార్ పట్టనాయక్, వైద్యులు, మహిళా ఆసుపత్రి సిబ్బంది జనరల్ హాస్పిటల్ కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళలు అధిక సామర్థ్యం కలిగి ఉంటారని, గొప్ప బాధ్యతలు, సవాళ్లను భుజాన వేసుకుంటారని తమ ప్రసంగంలో పేర్కొన్నారు. బహుళ బాధ్యతలను, దయ, బలం, సౌలభ్యంతో సమర్థవంతంగా నిర్వహిస్తారని తెలిపారు. కుటుంబ, సంస్థాగత విజయానికి మహిళలు కేంద్రంగా ఉంటారని, వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితాలను చైతన్యంతోనిర్వహిస్తారని ప్రశంసించారు. కుటుంబంలోని పురుషుల అభివృద్ధి, శ్రేయస్సు కూడా మహిళల మద్దతుపై ఆధారపడి ఉంటుందని ప్రస్తావించారు. భెల్ సంస్థ ప్రత్యేక చొరవ తీసుకొని నలుగురు మహిళా సాధకులను గుర్తించడం పట్ల గర్వంగా ఉందని తెలిపారు. బీహెచ్‌ఈఎల్ రామచంద్రాపురం యూనిట్‌లోని సీనియర్ మేనేజర్ ఉషా రాజేశ్వరి పొనాడ్డ, సీనియర్ మేనేజర్ జె.రత్న కుమారి, మేనేజర్ స్వాతి గోలి, మేనేజర్ ఎస్.విజితల అత్యుత్తమ పనితనం, అడ్డంకులను ఛేదించడం, భవిష్యత్తును నిర్మించడంలో కీలక పాత్ర పోషించినందుకు "షీరో" (మహిళా హీరోలు)గా గుర్తింపు అవార్డుతో గౌరవించి ఘనంగా సత్కరించారు

# కేంద్రంతో పోరు

**తెలంగాణ ఎంపీల సంచలన నిర్ణయం**

**రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి కీలక నిర్ణయాలు**

**హైదరాబాద్‌లో మెట్రో రైల్ రెండో దశ విస్తరణ**

**మూసీ రివర్ అభివృద్ధి ప్రాజెక్ట్: మూసీ నది పునరుద్ధరణకు కృషి చేయాలన్న డిప్యూటీ సీఎం**



**హైదరాబాద్ మార్చి 8 నవభూమి ప్రతినిధి:** ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన ప్రజాభవన్‌లో జరిగిన తెలంగాణ ఎంపీల సమావేశంలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన ప్రజాభవన్‌లో జరిగిన తెలంగాణ ఎంపీల సమావేశంలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పలు హామీలపై చర్చించిన ఎంపీలు, కేంద్రానికి పంపేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. మొత్తం 28 అంశాలపై చర్చించి, వాటిపై ప్రత్యేక ప్రతిపాదనలు రూపొందించారు. - ప్రధాన ప్రతిపాదనలు ఇవీ: మెట్రో రెండో దశ: హైదరాబాద్‌లో మెట్రో రైల్ రెండో దశ విస్తరణ కోసం కేంద్రం అనుమతులు, నిధుల మంజూరు. మూసీ రివర్ అభివృద్ధి ప్రాజెక్ట్: మూసీ నది పునరుద్ధరణకు అవసరమైన చర్యలు తీసుకోవడం. బాపు ఘాట్ అభివృద్ధి: ఈ ప్రాంతాన్ని గాంధీ సరోవర్‌గా అభివృద్ధి చేయడం. ప్రాంతీయ రింగ్ రోడ్డుకు ఆమోదం: ఓఆర్‌ఆర్ నుంచి వరకూ రేడియల్ రోడ్ల అభివృద్ధి. గోదావరి-మూసీ నది లింక్ ప్రాజెక్ట్: రాష్ట్ర నీటిపారుదల వ్యవస్థను మెరుగుపర్చేందుకు ప్రణాళికలు. వరంగల్ **భూగర్భ డ్రైనేజీ ప్రణాళిక:** వరంగల్ నగరంలో మౌలిక వసతుల అభివృద్ధి. బందర్ పోర్ట్ - హైదరాబాద్ డ్రై పోర్టు హైవే: రాష్ట్ర రవాణా వ్యవస్థను మెరుగుపరచడం. ఎస్‌సీసీఎల్ కోసం బొగ్గు బ్లాకుల కేటాయింపు: సంగారెడ్డి బొగ్గు బ్లాకుల అనుమతులు. సెమీకండక్టర్ మిషన్: తెలంగాణను హైటెక్ హబ్‌గా అభివృద్ధి చేయడానికి చర్యలు. పీఎస్‌డీఎఫ్ పథకాల మంజూరు: పరిశ్రమల అభివృద్ధికి కేంద్రం నిధుల విడుదల. ఏపీ రీయార్గనైజేషన్ యాక్ట్ నిబంధనల అమలు: రాష్ట్రానికి రావాల్సిన నిధుల విడుదల. విమానాశ్రయాల అభివృద్ధి: కొత్త ఎయిర్‌పోర్టుల ఏర్పాటు మరియు రైళ్ల కనెక్టివిటీ పెంపు. ఖమ్మంలో ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్: తెలంగాణలో ఉక్కు పరిశ్రమ అభివృద్ధికి ప్రణాళికలు. : **పీఎం మిత్రా పార్క్ పథకం:** కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు. జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటు: విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం. - సమావేశానికి హాజరైన ఎంపీలు వీరే.. ఈ సమావేశానికి ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీతో పాటు కాంగ్రెస్ ఎంపీలు హాజరయ్యారు. అయితే బీఆర్‌ఎస్ బీజేపీ ఎంపీలు గైర్హాజరయ్యారు. సమావేశానికి ప్రత్యేక ఆహ్వానం అందించినప్పటికీ, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ షెడ్యూల్ కారణంగా హాజరు కాలేకపోయారు.

**కేంద్రం నుండి సహకారం ఆశిస్తున్న తెలంగాణ ప్రభుత్వం:** ఈ ప్రతిపాదనల అమలు కోసం తెలంగాణ ఎంపీలు కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపేందుకు సిద్ధమయ్యారు. ముఖ్యంగా రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంలో కేంద్రం సహకారం అవసరం. మౌలిక వసతుల అభివృద్ధికి, రవాణా మరియు పరిశ్రమల విస్తరణకు కేంద్రం అనుమతులు, నిధుల మంజూరు చేసేలా చర్యలు చేపట్టనున్నారు.

తెలంగాణ అభివృద్ధికి ఈ సమావేశం కీలకంగా మారనుంది. రాష్ట్ర ప్రజల ఆశలు నెరవేర్చేందుకు ఎంపీలు కృషి కొనసాగిస్తున్నారు.

# మీ ఆహ్వానం ఆలస్యంగా అందింది

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన ఆల్ పార్టీ ఎంపీల సమావేశం (శనివారం) ప్రజాభవన్‌లో జరుగనుంది. ఈ సమావేశానికి రావాల్సిందిగా అన్ని పార్టీల ఎంపీలతో పాటు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్‌లకు స్వయంగా భట్టి విక్రమార్క ఫోన్ చేసి ఆహ్వానించారు. అయితే భట్టి ఆహ్వానంపై తెలంగాణ బీజేపీ కీలక నిర్ణయం తీసుకుంది. ఎంపీల సమావేశానికి హాజరుకాకూడదని బీజేపీ నిర్ణయించింది. ఈ మేరకు డిప్యూటీ సీఎం భట్టికి కిషన్ రెడ్డి లేఖ రాశారు. భట్టి పంపిన లేఖ ఆలస్యంగా అందిందని.. ఇప్పటికే నిర్ణయించుకున్న కార్యక్రమాల కారణంగా ఆల్ పార్టీ ఎంపీల సమావేశానికి హాజరుకాలేకపోతున్నట్లు లేఖలో కిషన్ రెడ్డి తెలిపారు. భట్టి పంపిన ఆహ్వానం ఆలస్యంగా అందిందని... సమావేశంపై పార్టీలో చర్చించుకునే సమయం లేదని కిషన్ రెడ్డి లేఖలో తెలిపారు.

## ఆడ మనిషి అబల కాదు సబల





**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి:** జిహెచ్ఎంసి లేఅవుట్ మహా గాయత్రి కాలనీలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు మహిళా ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా ఎదగాలనేది మహిళా దినోత్సవం సందర్భంగా పలువురు మహిళలు తెలియజేశారు పురుషులతో సమానం ప్రతి పనిలో మనం అంటూ వారు ఈ రోజు ఈ వేడుకల ద్వారా తెలియజేశారు రాజ్యాంగం ప్రకారం మహిళలకు 33 శాతం రిజర్వేషన్ తోటి అన్ని రంగాల్లో నేను కూడా సాధించగలుగుతామని ఈ మహిళా దినోత్సవం సందర్భంగా గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు శ్రీదేవి రేష్మా రెడ్డి కాలనీ మహిళలు అందరూ కాలనీ అధ్యక్షుడు దేవ్ సింగ్ చుక్కా రెడ్డి లింగం వేణుగోపాల్ రెడ్డి భగవంతు మధు పాల్గొన్నారు

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి: కార్పొరేటర్ కొలుకుల జగన్





**కుత్బుల్లాపూర్ - మార్చి 8:(నవభూమి ప్రతినిధి)** మహిళలు రాజకీయంగా ,ఆర్థికంగా అన్ని రంగాల్లో రాణించాలని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో స్థానిక మహిళలతో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలను ఆయన సన్మానించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాలలో పోటీపడాలన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మహిళలకు అన్ని రంగాలలో పెద్దపీట వేసింది అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్. మల్లేష్ గౌడ్. కొలుకుల జైహింద్. వేణు యాదవ్. పాపయ్య గౌడ్. పాపిరెడ్డి. విట్టల్ ముదిరాజ్. బసవేశ్వర్. గణేష్. విగ్నేష్. సంపత్ రెడ్డి రాజు. డివిజన్ మహిళ నాయకురాలు. కోలుకుల శశికళ. కొలుకుల జ్యోతి. ఇంద్ర గౌడ్. సువర్ణ. శాంతి. పద్మ. మంజుల. శోభారాణి. ఝాన్సీ. మాధవి. లక్ష్మి. జ్యోతి. మౌనిక. మణికాంబ. సునీత. స్వర్ణలత. తదితరులు పాల్గొన్నారు

# చందానగర్‌లో మహిళా దినోత్సవ వేడుకలు

- నిర్వహించిన కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి
- ముఖ్య అతిథిగా పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 8:** అంతర్జాతీయ మహిళ దినోత్సవంను పురస్కరించుకుని చందానగర్ డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీలో కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డితో కలిసి పీఏసీ చైర్మన్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలను శాలువాతో సన్మానించి చీరలను బహుకరించారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందిస్తున్నానని, చీరలను అందచేసి మహిళల కోసం ఇంత పెద్ద కార్యక్రమం నిర్వహించడం అభినందనీయని ప్రశంసించారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అందివచ్చిన అవకాశాలను పునికిపుచ్చుకొని అన్ని రంగాలలో ప్రావీణ్యం సాధించి ఎంచుకున్న రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఆర్థిక స్వావలంబన సాధించి పురుషులతో సమానంగా పోటీ పడాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. సమాజాన్ని కంటిపాపలా కాపాడే 'స్త్రీ' మూర్తి ఆడపిల్ల పుట్టినప్పటి నుంచి పెళ్లి అయ్యి మళ్ళీ శిశువుకు జన్మనిచ్చే వరకు ప్రతి దశలో అండగా ఉంటూ పెంచి పోషిస్తుందని అన్నారు. మహిళల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశ పెట్టి వారికి అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ సీనియర్ నాయకులు రెడ్డి రఘునాథ్ రెడ్డి, నాగరాజు, ఓ.వెంకటేష్, డి.ఎల్లమయ్య, భవాని, నరేందర్ బల్లా, యశ్వంత్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు

# ఆడపిల్లల పట్ల తల్లిదండ్రుల వివక్ష వద్దు

- డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం వేడుకలు





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 8:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ ఆధ్వర్యంలో వెంకటరమణ కాలనీ (గోకుల్ ప్లాట్స్)లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలుగు యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ వైఆర్ శ్యామల మాట్లాడుతూ "డబ్బున్న వారికి చదువు ఆభరణం- పేదవారికి చదువు ఆయుధం" అంటూ ప్రతి పేద పిల్లలు ఉన్నత చదువులు చదువుకున్నప్పుడే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందన్నారు. మాతృభాష తెలుగును మర్చిపోరాదని చెబుతూ తెలుగులో చదువుకున్న వారెందరో చాలా ఉన్నత స్థాయికి వెళ్లారని తెలిపారు. తల్లిదండ్రులు ఆడపిల్లల పట్ల వివక్ష చూపకుండా గౌరవించి చదివించాలని పిలుపు నిచ్చారు. అతిథిగా పాల్గొన్న హైదర్ నగర్ ప్రభుత్వ పాఠశాల అధ్యాపకురాలు జోషి అరుణశ్రీ మాట్లాడుతూ ప్రతి తల్లి తన బిడ్డల మీద అతి ప్రేమ చూపకుండా బాధ్యతాయుతంగా చదువుకునే విధంగా చూడాలని చెప్పారు. ప్రతి పేద విద్యార్థి చదువుకుంటే భవిష్యత్తులో అనేక అవకాశాలు ఉన్నాయని వాటిని ఉపయోగించుకోవడానికి సాధ్యపడుతుందని అన్నారు. డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ ఆధ్వర్యంలో అతిథులు వైఆర్ శ్యామల, అరుణశ్రీ, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ వ్యవస్థాపకురాలు చావా అరుణ, సభ్యులు కళ్యాణి, పద్మావతి, గొర్రెపాటి వివేక్, జయలక్ష్మి, విద్యార్థులు, తల్లిదండ్రులు, కాలనీ మహిళలు పాల్గొన్నారు

# అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు

- శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే భిక్షపతి యాదవ్
- అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 8:** అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లిలో గల తమ నివాసంలో పలువురు మహిళలను మాజీ శాసన సభ్యుడు భిక్షపతి యాదవ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లోనూ తమదైన ముద్ర వేస్తున్నారని వారి సాధికారతకు మన వంతు తోడ్పాటు అందించాలని అన్నారు. అన్ని రంగాల్లోనూ మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తున్నప్పటికీ ఇంకా అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారని అన్నారు. విద్య ద్వారానే మహిళలు తమ హక్కులను తెలుసుకుంటారని, తమ కాళ్లపై తాము నిలబడగలుగుతారని, మహిళలు శక్తిమంతులైతే దేశం శక్తివంతమవుతుందన్నారు. మహిళలందరూ తమ లక్ష్యాలను సాధించాలని, సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ బిజెపి అధ్యక్షుడు శివాసింగ్, రాష్ట్ర మహిళా మోర్చ నాయకురాలు వరలక్ష్మి, ఉదయ లక్ష్మి, రమ, శశి, రజనీ, మహతి, హేమ, శ్రీలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి





**కుత్బుల్లాపూర్ - మార్చి 8:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి కుత్బుల్లాపూర్ గ్రామం బీజేపీ కార్పొరేటర్ కార్యాలయం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కార్పొరేటర్ కార్యాలయం లో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొని డివిజన్ లోని మహిళలకు శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపీ 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ తారా చంద్రారెడ్డిఈ కార్యక్రమం లో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు, ఝాన్సీ, పద్మారెడ్డి, బాబీ నీలా,నాగమని, కృష్ణవేణి, వాని,లక్ష్మి, రాధ, సోనీ, అనిత,దీపిక, వీరారెడ్డి, నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్,నల్లనాగుల కృష్ణ, పెద్దింటి సాయిలు,సురేష్ గౌడ్ ,సైదులు, సతీష్ చక్రవర్తి, వేముల రమేష్ ,ప్రసాద్ శర్మ, పాపయ్య, సందీప్ గౌడ్, మహేష్ గౌడ్,మహేష్, శ్రావణ్,శివ తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ శక్తిని మించింది ఏదీ లేదు




**కుత్బుల్లాపూర్ - మార్చి 8:(నవభూమి ప్రతినిధి)** ఎస్ పి ఆర్ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో మహిళ యొక్క విశేషాన్ని పలువురు గొప్పగా వర్ణించారు .ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ చైర్మన్ శ్రీ సొంటి రెడ్డి పున్నారెడ్డి ముఖ్యఅతిథిగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీ అంటే ఒక శక్తి అని, స్త్రీని గౌరవించడం మన సాంప్రదాయమని, ఎక్కడైతే స్త్రీలు గౌరవం పొందుతారో అక్కడ దేవతలు పూజలు అందుకుంటారని చిన్నారులకు సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

## పాల్వంచ సొసైటీ మాజీ డైరెక్టర్ చిల్లా వెంకన్న ఆకస్మిక మృతి

### సంతాపం తెలిపిన కొత్వాల

**పాల్వంచ మార్చి 8 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ మాజీ డైరెక్టర్ చిల్లా వెంకన్న శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. వెంకన్న 2005 - 2012 సంవత్సరం వరకు పాల్వంచ సొసైటీ డైరెక్టర్ గా వున్నారు. పాల్వంచ మండలం పరిధిలోని మొండికట్ట (సత్యనారాయణపురం) గ్రామం లోని ఆయన భౌతికకాయానికి రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు పూలమాల వేసి, నివాళులర్పించారు. ఆయన మృతి పట్ల సంతాపం, ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబసభ్యులను పరామర్శించారు.

# సేవాతత్పరులైన మహిళామణులకు సత్కారం

- మిరియాల రాఘవ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేడుకలు
- ట్రస్ట్ చైర్మన్ మిరియాల రాఘవరావు

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 8:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మిరియాల రాఘవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చందానగర్ లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మిర్యాల రాఘవరావు, డైరెక్టర్స్ మిరియాల ప్రీతం, యామిని దివ్య ప్రీతం నేతృత్వంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ముఖ్య అతిథిగా సీనియర్ నాయకులు గాలి అనిల్ కుమార్, హఫీజ్ పేట కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ రాజకీయ, విద్య, వైద్య, వ్యాపార రంగాలలో ఉన్నత స్థితికి చేరుకుని సమాజసేవ చేస్తున్న మహిళా మణులను నిర్వాహకులు సన్మానించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో నాగలక్ష్మి, కరుణ, వరలక్ష్మి, మహిళలు, తదితరులు పాల్గొన్నారు





# మహిళల అభివృద్ధికి ప్రభుత్వం విశేష కృషి

- మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 8:** మియాపూర్ డివిజన్ పరిధిలోని నాగార్జున ఎంక్లేవ్ కాలనీలోని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ నివాసంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు నిర్వహించారు. కార్పొరేటర్ సతీమణి ఉప్పలపాటి సుమలతతో కలసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మహిళలను శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ నేడు మహిళలు అన్ని రంగాలలో తమ ప్రతిభను కనబరుస్తూ దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ప్రధానంగా కుటుంబ పోషణలో మహిళలు చేసే కృషిని వెలకట్టలేమని ఆయన తెలిపారు, సమాజంలో ప్రతి స్త్రీని గౌరవిస్తూ మహిళలకు మరిన్ని అవకాశాలను కల్పిస్తూ వారి అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి మహిళ అధ్యక్షురాలు చంద్రిక ప్రసాద్, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు సుప్రజ, ఉమ, రాణి, చంద్రకళ, జ్యోతి, కల్పన, సుభద్ర, కృష్ణ, గాయత్రి, రాజేశ్వరి, లక్ష్మి, లావణ్య, విజయలక్ష్మి, సవిత, శ్యామల, తదితరులు పాల్గొన్నారు

# గాజులరామరం డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తా

- బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకా





**కుత్బుల్లాపూర్ - మార్చి 8:(నవభూమి ప్రతినిధి)** గాజులరామారం డివిజన్ కమలమ్మ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కు సన్మాన సభ నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానము నెరవేర్చడమే కాదు, నియోజకవర్గ అభివృద్దే తన ధ్యేయమని అన్నారు. గత పదేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేశామని, చేసిన అభివృద్ధిని చూసి మూడవసారి భారీ మెజార్టీతో నన్ను గెలిపించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు రుణపడి ఉంటానన్నారు.

బిఓర్పు, ఓపిక, సహనం కలగలిసిన విజనరీ లీడర్ మన ఎమ్మెల్యే : కాలనీవాసులు..

ఎన్నికల సమయంలో నాయకులు వచ్చి వాగ్దానాలు చేస్తూనే ఉంటారని మొదట్లో అనుకున్నాం. కానీ తన మాటల్లో కాదు.... చేతల్లో సంక్షేమాన్ని చూపి కాలనీని ఎంతో అభివృద్ధి చేసిన విజయనరీ లీడర్ మన ఎమ్మెల్యే గారు. ఓర్పు, ఓపిక, సహనం కలవలసిన నాయకులు మన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ఈ కార్యక్రమంలో కమలమ్మ నగర్ అధ్యక్షులు రమణారెడ్డి, సంక్షేమ సంఘం సభ్యులు కోటేశ్వరరావు, సింహాచలం, ప్రసాద్ రావు, గంగిరెడ్డి, నాగిరెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరిషే శ్రీనివాస్ యాదవ్, గాజుల రామారం డివిజన్ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, చెట్ల వెంకటేష్, చిన్నా చౌదరి, బోయిని మహేష్, సుంకరి చందు, తారా సింగ్, శివ నాయక్, ప్రవీణ్ చారి, ఆసిఫ్, ఎండీ మోసిన్, ప్రసాద్, మహిళా అధ్యక్షురాలు సంధ్యారెడ్డి, మహిళా నాయకురాలు దుర్గ, పార్వతి,ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా పోలీసులకు సన్మానం









**కుత్బుల్లాపూర్ -మార్చి8: (నవభూమి ప్రతినిధి)** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, మేడ్చల్ పోలీస్టేషన్‌లో మహిళా, పోలీసు అధికారులకు, గణంగా, శాలువాలతో, సత్కారం చేసిన, సిఆర్పిఎఫ్, మేడ్చల్ మల్కాజిగిరి, అద్యక్షులు, రమేష్ గుప్తా తాళ్ళపల్ళి, ప్రదాణ కార్యదర్శి, జాంలాల్ నాయక్, కార్యదర్శి, నర్సింలు పటేల్, షేకర్ పటేల్, మహిళా పోలీస్ అధికారులకు సన్మానం చేసి, వారి సేవలు గుర్తించడం జరిగింది, మహిళా దినోత్సవం సందర్భంగా, సన్మానం, చేయడం, సంతోషం వ్యక్తం చేసిన పోలీసు అధికారులు,

## మహిళలకు సన్మానం



**కుత్బుల్లాపూర్ - మార్చి: (నవభూమి ప్రతినిధి)** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు 129 డివిజన్ సూరారం పరిధిలోని కార్పొరేటర్ మంత్రి సత్యనారయణ కార్యాలయం వద్ద మహిళా దినోత్సవ కార్యక్రమాలను మహిళ అధ్యక్షురాలు హేమలత రెడ్డి ఆద్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. విచ్చేసిన మహిళలందరికీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ శాలువాలతో ఘనంగా సత్కరించరు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ గారు, చెక్క సురేష్ బషీరుద్దీన్ శివ గుప్తా షానజ్ , రాణి , లావణ్య , అర్శ్య, ధనలక్ష్మి,సుభద్ర మహిళ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పరేడ్ గ్రౌండ్స్‌లో మహాళా సదస్సు తరలివెళ్లిన మహిళా గ్రూప్ సభ్యులు

**కుత్బుల్లాపూర్ - మార్చి 8:(నవభూమి ప్రతినిధి)** మహిళా దినోత్సవం లో భాగంగా, దుండిగల్ మున్సిపల్ పరిధిలోని ఇందిరా మహిళా శక్తి స్వయం సహాయక గ్రూప్ మహిళా సభ్యులను, ఈరోజు పెరేడ్ గ్రౌండ్ లో జరుగుతున్న మీటింగ్ కు ఆర్టీసీ బస్సులో పంపించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్, సిఓ మంజుల, మహిళా రిసోర్స్ పర్సన్స్ శాంత, రాణి, మల్లేశ్వరి, ఆదిలక్ష్మి,, అరుణ మహిళ పొదుపు సంఘ సభ్యులు పాల్గొన్నారు



# ఐ లవ్ లింగోజిగూడ లోగో ఆవిష్కరణ

**ఎల్‌బినగర్ నవభూమి ప్రతినిధి-** లింగోజిగూడా డివిజన్ పరిధిలోని ప్రియదర్శిని పార్క్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన "ఐ లవ్ లింగోజిగూడా" లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ ఆవిష్కరించడం జరిగింది సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో3 అక్టోబర్ 2023 నాగోల్ చౌరస్తా వద్ద వద్ద "ఐ లవ్ నాగోల్" లోగో కాన్సెప్ట్ కు మద్దతుగా ప్రజల అభిప్రాయన్ని ఫేసు బుక్ ద్వారా సెకరించడం జరిగింది.వారి అభిప్రాయం మేరకు నాగోల్‌లో అప్పట్లో ఏర్పాటు చేయడం జరిగింది.దానికి మంచి స్పందన రావడంతో అదే ప్రేరణతో ఈరోజు లింగోజిగూడ ప్రియదర్శిని పార్క్ వద్ద "ఐ లవ్ లింగోజిగూడా" లోగోను ఆవిష్కరించడం జరిగింది అన్నారు స్థానిక కార్పొరేటర్ దరిపల్లి రాజశేఖర్ మాట్లాడుతూ లింగోజిగూడ బ్రిడ్జి త్వరలో నిర్మిస్తామని అన్నారు కార్పొరేటర్‌గా గెలిచిన నాటినుండి ఇప్పటివరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు సిసి రోడ్లు డ్రైనేజీలు పార్కులు ప్రభుత్వ కార్యాలయాలు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో వివిధ కాలనీవాసులు ధర్పల్లి రాజశేఖర్ కి ఘన సన్మాన కార్యక్రమం చేశారు ఈ సందర్భంగా వారందరికీ



ధన్యవాదాలు తెలియజేశారు అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వివిధ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది

# కల్యాణ లక్ష్మి సృష్టికర్త తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్

- బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు
- ఆల్విన్ కాలనీ డివిజన్ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎర్రబెల్లి



**కూకట్‌పల్లి, మార్చి 08, (నవభూమి ప్రతినిధి) :** కల్యాణ లక్ష్మి సృష్టి కర్త



తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కే.సీ.ఆర్ అని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ లోని గుడ్ విల్ హొటల్ చౌరస్తాలో శనివారం ఆయన జీహెచ్ ఎంసీ మహిళా కార్మికులతో కలిసి కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా స్నేహ మోడల్ స్కూల్ లో కరస్పాండెంట్ ఎమ్ రాజు ఆధ్వర్యంలో స్కూల్ ఉపాధ్యాయురాలులతో, ఎల్లమ్మ బండ లోని యుపిహెచ్సి హాస్పిటల్ లో మహిళా స్టాఫ్ తో కలిసి కేక్ కట్ చేసి బహుమతులు అందజేశారు.

## జర్నలిస్ట్ సంతోష్ కుమార్ కుటుంబానికి

# కాప్రా ప్రెస్ క్లబ్ రూ.32,116/- ఆర్థిక సహాయం

**కాప్రా, మార్చి8,(నవభూమి న్యూస్):** సీనియర్ జర్నలిస్టు, ఎస్1 టివి రిపోర్టర్ కమల్ సంతోష్ కుమార్ అకాలమృతి పట్ల కాప్రా ప్రెస్ క్లబ్ సంతాపాన్ని తెలియజేసింది. శనివారం ఉదయం సీనియర్ జర్నలిస్ట్ సంతోష్ కుమార్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, సానుభూతి తెలియజేశారు. అనంతరం కాప్రా ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు అందించిన రూ. 32,116/- లను ఆర్థిక సహాయాన్ని సంతోష్ కుమార్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కాప్రా ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ సంతోష్ మృతి బాధాకరమని పేర్కొంటూ ఆయన కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని తెలిపారు. కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పటేల్ నరసింహ యాదవ్, డి. కిరణ్ కుమార్, కోశాధికారి యాట రాజు, కాప్రా ప్రెస్ క్లబ్ సభ్యులు బెలిదే అశోక్, ఎంపల్లి పద్మారెడ్డి, గుమ్మడి హరిప్రసాద్, కె. వెంకటేష్ , కీర్తి శ్రీనివాస్, జి. శ్రీనివాసరావు, జి. రోజా రాణి, వి. రామచంద్ర మూర్తి,



వి. రవి, గంగి కృష్ణ, పి.దిలీప్ కుమార్, డి. శ్రీనివాసరావు, జి. ఆంజనేయులు, ఎన్. నరేష్ తదితరులు పాల్గొన్నారు

# అడవిలో మంటలు: ఫలించని ఫైర్ లైన్ పనులు

**జన్నారం నవభూమి:** వేసవిలో అగ్గి ముప్పుకు అడవి దగ్ధమవుతుంది. టైగర్ జోన్ లో అడవి, వన్యప్రాణుల రక్షణ కోసం ఎన్నో చర్యలు. తీసుకోవాల్సి ఉంటుంది. కానీ గత పదిహేను రోజులుగా అక్కడక్కడ అడవిలో మంటలు చెలరేగుతున్నాయి. కడెం, జన్నారం, ప్రధాన రహదారి పక్కన ఉడుంపూర్, ఇంధన పెల్లి లో అడవిలో మంటలు వ్యాపిస్తున్నాయి. ఇప్పటివరకు చేపట్టిన ఫైర్ లైన్ పనులు ఫలితం ఇవ్వలేదు. రెండో దశ చేపట్టే ఫైర్ లైన్ పనులపై ఇప్పటికి దృష్టి సారించలేదు దీనివలన అడవిలో చెలరేగుతున్న మంటలకు అటవీ సంపద బుగ్గిపాలవుతుంది. మేత కరువవడంతో వన్యప్రాణులు ఆహారం, ఆవాసల కోసం విలవిలాడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం 2012లో టైగర్ జోన్ 42 వ సంరక్షణ కేంద్రంగా ప్రకటించింది. కవ్వాల్ అభయారణ్యాన్ని పులుల రక్షణ కోసం ప్రభుత్వం ఏటా కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుంది. 892, 23 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణాన్ని కోర్ ఏరియాగా1123,212 చదరపు కిలోమీటర్ల మేర విస్తీర్ణాన్ని బఫర్ ఏరియాగా గుర్తించి టైగర్ జోన్ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. అయినప్పటికీ ప్రతి ఏడాది వేసవిలో తగు జాగ్రత్తలు తీసుకోకపోవడంతో మంటలు వ్యాపిస్తున్నాయి. ఇప్పటికైనా టైగర్ జోన్ లో మంటలు వ్యాపించకుండా అడవి, వన్యప్రాణ్ల రక్షణ కోసం చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆటవీ శాఖ ఉన్నతాధికారులను కోరుతున్నారు.

# మహిళలతోనే ఏదైనా సాధ్యం

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**కుత్బుల్లాపూర్ - మార్చి 8:(నవభూమి ప్రతినిధి)** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్ యుఐ విద్యార్థి నాయకులు సాయికుమార్ పంతుల ప్రతి సంవత్సరం మహిళా దినోత్సవం కార్యక్రమం కుత్బు ల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట హెచ్ఎంటి డంపింగ్ యార్డ్ లో నిర్వహిస్తారు, నేడు జిహెచ్ఎంసి పారిశుధ్య మహిళా మణులతో కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1908 సంవత్సరం మార్చి 8వ తేదీన అమెరికా దేశంలో మహిళలు తమకు ఉద్యోగాలలో సమాన అవకాశాలు, వేతనలు కావాలనీ డిమాండ్ చేస్తూ చేపట్టిన భారీ నిరసన, ఉద్యమం చేపట్టారు. ఈ చారిత్రక నేపథ్యాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం యావత్ ప్రపంచం మార్చి 8 తేదీని అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకుంటున్నారు అనేది ఒక వాదన, మరోక వాదన 1917 యుద్ధ సమయంలో రష్యా మహిళలు "ఆహారం - శాంతి" డిమాండ్ చేస్తూ సమ్మెకు దిగారు. నాలుగు రోజుల తర్వాత అప్పటి రష్యా సామ్రాట్ నికోలస్ జార్ 2 సింహాసనాన్ని వదులుకోవాల్సి వచ్చింది. అప్పుడు తాత్కాలికంగా ఏర్పాటైన ప్రభుత్వం మహిళలకు ఓటు వేసే హక్కును మంజూరు చేసింది. మహిళలు ఈ సమ్మెకు దిగిన రోజు జూలియన్ క్యాలెండర్ ప్రకారం ఫిబ్రవరి 23 ఆదివారం. గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం చూస్తే అది మార్చి 8వ తేదీ. అందుకే మార్చి 8వ తేదీన ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకొంటున్నారనేది మరోక వాదన అని తెలియజేశారు.

## కొంపల్లిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**కుత్బుల్లాపూర్ - మార్చి 8:(నవభూమి ప్రతినిధి)** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ రోజు శనివారం రోజున కొంపల్లి మున్సిపల్ పరిధి లోని కొంపల్లి మల్టిపర్పాస్ కమ్యూనిటి హాల్ నందు మహిళా సిబ్బంది అందరు మహిళా దినోత్సవం సంబరాలు జరుపుకోవటం జరిగింది. కొంపల్లి పట్టణ మహిళ సమైక్య ద్వారా అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవటం జరిగింది ఇందులో భాగంగా వివిధ రంగాలనుండి అనగా మహిళ న్యాయవరాలనుండి ఒకరు, ప్రభుత్వ ఉపాధ్యాయులు నుండి ఒకరిని, మాజీ వార్డు సభ్యులును మహిళ సంఘాల ద్వారా సన్మానించడం జరిగింది. వివిధ పటశాల విధ్యార్దులు సాంస్కృతిక కార్యక్రమాలు చేయడం జరిగింది. ఇట్టి విధ్యార్దులను కొంపల్లి మునిసిపల్ ప్రత్యేక అధికారి శ్రీ. ఎ.చంద్ర మోహన్ గారు శాల్వలతో సన్మానించి మేమంటోలు అందచేసారు. ఇట్టి కార్యక్రమం నందు మునిసిపల్ ప్రత్యేక అధికారి శ్రీ. ఎ.చంద్ర మోహన్ గారు, మున్సిపల్ కమిషనర్ శ్రీ ఎన్. కృష్ణారెడ్డి గారు, డిప్యూటీ ఇంజనీర్ శ్రీ ఆర్. నరేష్ గారు, మేనేజర్ శ్రీ. యస్. వెంకటేశం గారు, మాజీ మహిళ కౌన్సిలర్లు, మహిళ డాక్టర్లు, అర్పిలు, అంగన్వాడి టీచర్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.





■ బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్









**కుత్బుల్లాపూర్ - మార్చి 8:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి రాజీవ్ గాంధీ నగర్ లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , సినీనటి శివ పార్వతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూమనిషి పుట్టుక, మనుగడకు మహిళే ఆధారమని అన్నారు. ఒక ఇంటిలోని మహిళా చదువుకుంటే కుటుంబంతోపాటు తర్వాతి తరాలు ఎంతో అభివృద్ధి చెందుతాయన్నారు. మహిళలను ప్రోత్సహించినట్లయితే సమాజంలో వారికంటూ ప్రత్యేక స్థానసాధించడంతో పాటు ఎన్నో అద్భుతాలు సృష్టిస్తారన్నారు. నిష్కల్మషమైన ప్రజలు తెలంగాణ ప్రజలు : సినీ నటి శివపార్వతి.అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో మరో ముఖ్యఅతిథిగా హాజరైన సినీ నటి శివపార్వతి మాట్లాడుతూ నేను పుట్టి పెరిగిందంతా తెనాలి అయినా, 40 ఏళ్ల క్రితం హైదరాబాద్ నగరానికి వచ్చి స్థిరపడ్డానని. తెలంగాణ ప్రజలు మనసులో ఒకటి పెట్టుకొని, బయటికి ఒకలా మాట్లాడే వారు కారని, తెలంగాణ ప్రజలంతా నిష్కల్మషమైన మనసు కలిగినవారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కౌన్సిలర్లు గాజుల సుజాత, ప్రణయ ధనరాజ్ యాదవ్, బాలాజీ నాయక్, మాజీ కో ఆప్షన్ సభ్యులు చంద్రగిరి సతీష్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, నాయకులు బొబ్బ శ్రీనివాస్, బస్తీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం చట్టబద్ధత కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి

- ■ టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం
- ■ బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒక్కటే, రాష్ట్ర అభివృద్ధి అడ్డుకోవడానికి కలసి కుట్రలు పన్నుతున్నారు
- ■ రాబోయే రోజుల్లో కేసీఆర్ బిజెపిలో కలిసిపోవడం ఖాయం
- ■ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అఖిలపక్ష సమావేశానికి రావడానికి భయపడి దుమ్మా కొట్టారు
- ■ పార్టీ క్యాడర్ లో ఆత్మస్థైర్యం నింపడానికి మాత్రమే కెసిఆర్ స్టేట్మెంట్లు ఇస్తున్నారు
- ■ బీఆర్ఎస్ పార్టీకి తెలంగాణలో భవిష్యత్తు ఉందనుకోవటం భ్రమే
- ■ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కి అడ్డుపడుద్దని హితవు



**కూకట్‌పల్లి, మార్చి 08, (నవభూమి ప్రతినిధి) :** బీసీలకు 42 శాతం చట్టబద్ధత కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. శనివారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసీఆర్, హరీష్ రావు వ్యాఖ్యలపై ఆయన ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒక్కటేనని, రాష్ట్ర అభివృద్ధికి అడ్డుకోవడానికి వారు కలసి కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. రాబోయే రోజుల్లో కేసీఆర్ బిజెపి లో కలిసిపోవడం ఖాయమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వ పథకాలనురాకుండా అడ్డుకున్న కిషన్ రెడ్డి... అఖిలపక్ష సమావేశం నికి రావడానికి భయపడి దుమ్మా కొట్టారని హేళన చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పకుండా అమలు చేస్తున్నారన్నారు. ఒక్క సంవత్సరంలోనే 56 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దే నన్నారు. రానున్న మరో ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజలను గౌరవించే పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనన్నారు. బీఆర్ఎస్ పార్టీ భయపడి బిజెపికి లొంగిపోయిందన్నారు. భవిషత్తు లో కూడా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ దే అధికారం అన్నారు. పార్టీ క్యాడర్ లో ఆత్మస్థైర్యం నింపడానికి మాత్రమే కెసిఆర్ స్టేట్మెంట్లు ఇస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్ష నాయకుడిగా కెసిఆర్ విఫలమయ్యారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చట్టాలను, న్యాయాలను గౌరవిస్తుందన్నారు. బీఆర్ఎస్ పార్టీని జరిగిన ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు పట్టించుకోలేదన్నారు. అందుకే నాలుగేళ్ల తర్వాత కూడా కేసీఆర్ బయటకి వచ్చే పరిస్థితి లేదు. కేసీఆర్ కుటుంబంలోని నలుగురు వాళ్ళ కోసం మాత్రమే పోరాడుతున్నారనన్నారు. బీఆర్ఎస్ పార్టీకి తెలంగాణ లో భవిష్యత్తు ఉందనుకోవటం భ్రమే అన్నారు. బిజెపి, బీఆర్ఎస్ వేరు వేరు కాదని, రెండు ఒక్కటేనని..వేరువేరుగా చూడటం లేదన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం తర్వాత బీజేపీ నేతల మాటలు%జ% హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. బీజేపీ ప్రజల కోసం పోరాటం చేయడం లేదని, కేవలం ఓట్ల కోసమే పోరాడుతుందని హేళన చేశారు. ఉప ఎన్నికలు వస్తే సత్తా చాటుతాం అన్న బీఆర్ఎస్...మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో ఒక్క చోట కూడా ఎందుకు పోటీ చేయలేదని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ రహస్య ఒప్పందం సూచికగా దీన్ని చూడాలన్నారు.రేవంత్ రెడ్డి ని ఎదుర్కోవడం కేసీఆర్ వల్ల కాదన్నారు. బీజేపీ తో రహస్య రాజకీయ ఒప్పందమే మిమ్ముల్ని ముంచిందన్నారు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఇద్దరు పనికిరాని మంత్రులన్నారు. మీ దిగజారుడు రాజకీయాల వల్ల మిమ్ముల్ని ఎవ్వరూ నమ్మరని విమర్శించారు. ముస్లిం ల మీద విషం చిమ్మితే హిందుత్వం బలపడుతదని బండి సంజయ్ అనుకుంటున్నారని, భవిష్యత్ లో కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతపరమైన పోటీ చేసి బీజేపీ నీ భూస్థాపితం చేయడం ఖాయమని అన్నారు. బీజేపీ అంటే భారతీయ జగడాల పార్టీగా మారిందన్నారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి తెలంగాణ రాష్ట్రానికి ఏమి ఇవ్వలేదు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఏం చేసిందో చెప్పేందుకు మేము సిద్ధమన్నారు. ఈ విషయాలపై ఎక్కడికైనా బహిరంగ చర్చకూ మీరు సిద్ధమా అని ప్రశ్నించారు. కేంద్ర మంత్రులకు చేతనైతే నిధులు తీసుకురావాలని, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కి అడ్డుపడుద్దని హితవు పలికారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా ఘన సన్మానం





**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి–** 8 3 2025 రోజున, మహిళా దినోత్సవం సందర్భంగా ఘన సన్మానం, జిహెచ్ఎంసి కార్పొరేటర్ : కళ్లెం నవజీవన్ రెడ్డి సేవలను గుర్తించి సన్మానం చేసినా కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనేది నా ముఖ్య ఉద్దేశం

## మహిళలను అన్ని రంగాల్లో రాణించాలి: మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ – మార్చి 8:(నవభూమి ప్రతినిధి)** సూరారం కాలనీ లోని ది కనౌలెడ్జి ఐకాన్ స్కూల్ లో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి. సూరారం మహిళా పోలీస్ అధికారిణి లీమా ఈ సందర్బంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ.మహిళా దినోత్సవం. అని పిలువబడే మొట్టమొదటి మహిళా దినోత్సవ కార్యక్రమం ఫిబ్రవరి 28, 1909న న్యూయార్క్ నగరంలో పునాది పడింది అన్నారు.మార్చి 8 మహిళలకు అంకితమైన రోజు. ప్రతి సంవత్సరం మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకుంటారు. మహిళలు దేనిలోనూ తక్కువ కాదంటూ.. లింగ సమానత్వాన్ని తెలియజేస్తూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మహిళలు వేడుకలను జరుపుకుంటారు. మానవజాతి మనుగడకు ప్రాణం పోసే మహిళ.. ఆకాశంలో సగం, అవకాశాల్లో సగం.. అన్నింటా సగం అంటూ సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ విజయాలు సాధిస్తున్నారు.. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు అని సురేష్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం ఈ పాఠశాల నిర్వహించేది కూడ మహిళనే అని అన్నారు ఈ కార్యక్రమం లో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ,స్థానిక పోలీసు శాఖ మహిళా అధికారులు ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు, శంకర్, విజయ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.








# మహిళా భవనం ప్రారంభోత్సవం

- ముఖ్యఅతిథిగా ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి





**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి–** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా బాలాజీ నగర్ కాలనీలో మహిళా భవనం ప్రారంభోత్సవం ౹ జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి..!! మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని బాలాజీ నగర్ కాలనీలో సుమారు రూ:–23.00 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన మహిళా సంక్షేమ భవనంలో ఎల్.బి నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి గారు, జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి కాలనీ సంక్షేమ సభ్యులు మహిళలతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా వృధాగా ఉన్న స్థలంలో కాలనీ కమిటీ సభ్యులందరూ ఒక మంచి నిర్ణయంతో అమ్మవారి ఆలయం వారి సొంత నిధులతో నిర్మించుకోవడం సంతోషకరం మరియు ఇంకా కొంత స్థలంలో ప్రత్యేకంగా మహిళల కోసం కేటాయించుకొని భవనాన్ని నిర్మించుకోవడం చాలా సంతోషదాయకంగా ఉందని, అదేవిధంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ప్రారంభించుకోవడం గర్వకారణం అని మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రస్తుతం నిర్మించిన భవనం పై మరో అంతస్తు నిర్మించాలని కాలనీ సంక్షేమ సభ్యులు మహిళలు కోరడంతో నాలుగు,ఐదు నెలల లోపే నిర్మించుకుందామని కాలనీవాసులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సభ్యులు మోహన్ రెడ్డి, వెంకటేశ్వర్లు, కొండ రెడ్డి,రాఘవ రెడ్డి,రమణ రెడ్డి, సుధ,పావని, మాధవి, మంజుల, నాగ,పద్మ బీజేపీ డివిజన్ అధ్యక్షులు మునగాల.హరీష్ రెడ్డి,కొండల్ రెడ్డి,నవీన్ రావు,దామోదర గౌడ్,యంజాల జగన్, శ్రీధర్ గౌడ్,కడారి యాదగిరి,నక్క రాజేష్, సోమనాథ్,ఎల్లారెడ్డి,కిరణ్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి,రవీందర్ రెడ్డి, వెంకటరమణ గౌడ్,ప్రవీణ్ గౌడ్, సాయి రామ్ గౌడ్ కార్యకర్తల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబీర్ చెరువులో మురుగు నీరు కలవకుండా చర్యలు చేపట్టాలి

- బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ –మార్చి8:(నవభూమి ప్రతినిధి)** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అంబీర్ చెరువు పరిరక్షణకై చేపట్టవలసిన చర్యలపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులు, నిజాంపేట్ కార్పొరేషన్ కు చెందిన ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మిషన్ కాకతీయ పథకం కింద ఎన్నో చెరువులను అభివృద్ధిపరిచి మురుగునీరు కలవకుండా మురుగునీరు మళ్లింపు చర్యలు చేపట్టి సమీప కాలనీ వాసులకు ఉపయోగపడేలా ఆహ్లాదకర వాతావరణాన్ని ఏర్పాటు చేసే విధంగా చెరువులను అభివృద్ధి పరచామన్నారు. అదేవిధంగా అంబీర్ చెరువులో కూడా మురుగునీరు కలవకుండా మురుగునీరు మళ్లింపు చర్యలను చేపట్టాలని ఇరిగేషన్ అధికారులను, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనంతరం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి 22వ డివిజన్ ఎన్ఆర్ఐ కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన సిసి రోడ్డు, డ్రైనేజీ పనులపై కాలనీవాసులు సమస్యను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకురాగా, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను వెంటనే పూర్తిచేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, ఇరిగేషన్ డిఈ నరేంద్ర, మున్సిపల్ డీఈ దాసయ్య, ఏఈ లక్ష్మీ నారాయణ, నాయకులు శ్రీకర్ గుప్తా, జశ్వంత్, సాంబశివారెడ్డి, శిల్ప, సాయి, ప్రదీప్, గురుమూర్తి, ఎన్ఆర్ఐ కాలనీ వాసులు సాయిరాజ్, సుబ్బరాజు, శివ, తేజ, త్రినేత్ర రావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పట్టుదలతో అనుకున్నది సాధిస్తే ఉన్నత స్థాయికి చేరుకుంటారు

- శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్
- కూకట్‌పల్లి సర్కిల్ పటేల్ కుంట పార్క్ వద్ద జరిగిన ఎడ్యుకేషన్ ఫెయిర్‌లో పాల్గొన్న నేతలు



**కూకట్ పల్లి, మార్చి 08, (నవభూమి ప్రతినిధి) :** విద్యార్థులు పట్టుదలతో అనుకున్నది సాధిస్తే ఉన్నత స్థాయికి చేరుకుంటారని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజక వర్గం కూకట్ పల్లి సర్కిల్ (పటేల్ కుంట పార్క్ దగ్గర) కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ప్రిన్సిపల్ డాక్టర్ రాధ రెడ్డి నిర్వహించిన ఎడ్యుకేషన్ ఫెయిర్ లో ఆయనతో పాటు ఆల్విన్ కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు లు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో రాణించేందుకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదం

### ఒకరు మృతి -మరో ఇద్దరికి గాయాలు



**కుత్బుల్లాపూర్ - మార్చి 8:(నవభూమి ప్రతినిధి)** ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వి ఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి బీటెక్ విద్యార్థి కేతావత్ గుర్తు తెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతిమరో ఇద్దరికి తీవ్ర గాయాలు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న బాచుపల్లి పోలీసులు

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్- మార్చి 8:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 131 డివిజన్ కుత్బుల్లాపూర్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొన్నా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి అనంతరం మహిళలతో కలిసి కేక్ కట్టింగ్ చేసి మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో మేడ్చల్ -మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షురాలు రాజానోళ్ల లక్ష్మి, రాష్ట్ర సెక్రటరీ రఫియా బేగమ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి, డివిజన్ నాయకులు ఎండి జాకీర్, మహిళ అధ్యక్షురాలు సుజాత, జెస్సి , ఆగమయ్య, రేణుక రెడ్డి, అశ్విని, మాధవి రెడ్డి, హైమావతి, లతా, సంగీత, ఈశ్వర్, నాగార్జున రావు, మమత పాల్గొన్నారు

# నియో స్కాలర్స్ స్కూల్ ,స్కాలర్‌కిడ్స్ స్కూల్ కిడ్డో ఉత్సవ్-2025 కార్యక్రమం





**కుత్బుల్లాపూర్ - మార్చి 8:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి గాయత్రి నగర్ గార్డెన్స్‌లో నియో స్కాలర్స్ స్కూల్ స్కాల కిడ్స్ స్కూల్(కిడ్డో ఉత్సవ్ 2025) అన్నుయల్ డేలి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి చిన్నారులకు బహుమతులు అందజేసిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి

# మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుంది

■ కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి



**కూకట్‌పల్లి, మార్చి 08, (నవభూమి ప్రతినిధి) :** మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ఎస్ఎస్ఆర్ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని మహిళలను కోటీశ్వరులు చేయాలన్న సదుద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సంక్షేమ పథకాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు మేలు చేయాలన్న ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, మహిళల పేరున ఇందిరమ్మ ఇల్లు, 200 యూనిట్ల కరెంట్ ఫ్రీ, 500 రూపాయలకే గ్యాస్ లాంటి పథకాలు అమలు చేస్తున్నారన్నారు. మహిళల హక్కుల కోసం 1908 సంవత్సరం మార్చి 8వ తేదీన అమెరికా దేశంలో మహిళలు తమకు ఉద్యోగాలలో సమాన అవకాశాలు, వేతనలు కావాలనీ డిమాండ్ చేస్తూ చేపట్టిన భారీ నిరసన ఉద్యమం చేపట్టారు. ఈ చారిత్రక నేపథ్యాన్ని పురస్కరించు కొని ప్రతి సంవత్సరం యావత్ ప్రపంచం మార్చి 8 తేదీని అంతర్జాతీయ మహిళా దినోత్సవం గా జరుపుకుంటున్నారన్నారు. సమాన అవకాశాలు, స్వేచ్ఛ అందించగలిగితే మహిళలు పురుషులకు మిన్నగా అన్ని



రంగాల్లోనూ రాణిస్తారన్నారు. అకాశంలో సగమైన మహిళ ఆత్మగౌరవం కోసం, అభ్యున్నతి కోసం ప్రతీ ఒక్కరు పని చేయడమే నిజమైన నాగరికతగా భావించాలని స్పష్టం చేశారు. గృహిణిగా, శ్రమజీవిగా, ఉద్యోగిగా, ప్రజాప్రతినిధిగా, అన్ని రంగాల్లోనూ ప్రతిభావంతంగా పని చేస్తున్నా ఆమెకు తగిన గుర్తింపు రావడం లేదు. ఇప్పటికీ సమాన పనికి సమాన వేతనం దక్కడం లేదన్నారు. ప్రజాప్రతినిధులుగా స్థానం సంపాదించినా భర్తల చేతిలో కీలుబొమ్మలుగానే ఉన్నారు. మహిళల సమానత్వం ప్రచార ఆర్భాటాలకే తప్ప ఆచరణలో కానరావడం లేదన్నారు. నేటికీ మహిళగానూ, శ్రామిక మహిళగానూ, పౌరురాలిగానూ దోపిడీకి గురౌతూనే ఉంది. ఇన్ని సమస్యలున్నా కొందరు విజయం వైపు దూసుకెళ్తూ దేశానికి గర్వకారణంగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి సంజీవరావు, తూము మనోజ్ కుమార్, తూము వినయ్ కుమార్, ఓబీసీ సెల్ చైర్మన్, అక్బర్ బాయ్, మస్తాన్ రెడ్డి, సీనియర్ మహిళా నాయకురాలు రేష్మ, స్వరూప గౌడ్, స్వరూప ముదిరాజ్, కొమ్మ బాబురావు, రాజు ముదిరాజ్, రామకృష్ణారెడ్డి,ఇది నాయుడు, శ్రీకాంత్ గుప్తా, భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం

# స్ఫూర్తితో మహిళా సాధికారత సాధిద్దాం

■ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి





**కుత్బుల్లాపూర్ - మార్చి 8:(నవభూమి ప్రతినిధి)** శ్రామిక మహిళల పనిగంటల తగ్గింపు కోసం సమాన పనికి సమాన వేతన ల కోసం జీవన పరిస్థితులను మేరుగు కోసం ఆరోగ్య హక్కులు మహిళలకు రక్షణ, నిర్వహించిన మహిళా పోరాటల సాధించిన ఘనతకు నిర్వహించిన మహిళా దనోత్సవాలు ఉత్సవాలుగా మారుతున్నాయని మహిళల హక్కులు హరించబడుతున్నాయని లింగ సమానత్వం మహిళలపై దాడులు పెరుగుతున్నాయని మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి ఆవేదన వెలిగించారు మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట సిపిఐ కార్యాలయంలో ఉజ్జిని హైమావతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ కేంద్రాల్లో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత భేటీ పడవో బేటీ బచావో వంటి నినాదాలు కాగితాలకే పరిమితం అయ్యాయని మహిళలపై దాడులు అత్యాచారాలు పెరుగుతున్న నిందితులను బహిరంగంగా సమర్ధించడం జరుగుతుందని ఆసిఫా ఉన్నావ్ అత్రాస్ బిలకీస్ భానో మణిపూర్ లాంటి దారుణ సంఘటనలలో న్యాయం కొరకు ఏ ళ్ల తరబడి పోరాడవలసిన పరిస్థితి దాపురించిందని జ్యోతి విమర్శించారు సనాతన ధర్మం పేరుతో మహిళలను రెండవ స్థాయి పౌరులుగా చూస్తున్నారని రాజకీయ స్వార్థం కోసం మహిళలపై అసభ్య వ్యా ఖ్యలు చేస్తున్నారని మహిళల వ్యాపార వస్తువుగా చూస్తున్నారని మద్యం మత్తులో మహిళలపై హింస పెరిగిపోతుందని వీటిని అరికట్టడంలో పాలకులు తీవ్రంగా విపల మైనారని ఆరోపించారు మహిళలపై అత్యాచారాలు అరికట్టడానికి సామాజిక అసమానతలు రూపుమాపడానికి మహిళలంతా ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు మహిళా సమాఖ్య రాష్ట్ర కోశాధికారి జే. లక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతుందని విచ్చలవిడిగా బెల్ట్ షాపులకు లైసెన్సులు ఇవ్వడం వల్ల మద్యం మత్తులో మహిళలపై దాడులకు పాల్పడుతున్నారని గంజాయి వంటి మాదకద్రవ్యాలు మత్తులో యువత పక్కదోన పడుతున్నారని పబ్బుల సంస్కృతితో నాగరిక పేరుతో విష సంస్కృతి విలయ తాండవం చేస్తుందని పోరాడు సాధించుకున్న చట్టాలు అమలుకు నోచుకోవడం లేదని అసంఘటిత రంగాలలో పనిచేసే మహిళలకు సరైన వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని పోషకాహారం లోపంతోటి చాలామంది మహిళలు అనేక వ్యాధుల బారిన పడుతున్నారని అందరికీ ఆరోగ్యం అందరికీ విద్య బాధ్యత ప్రభుత్వాలు దే నని లక్ష్మి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు మాధవి, సహాయ కార్యదర్శి ప్రమీల, నర్సమ్మ, . సింధురి, అరుణ దేవి ,లక్ష్మి, మహేశ్వరి, గోవిందమ్మ, కీర్తన, . నాగమణి, సోమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసుస్టేషన్ లో ట్రాఫిక్ మహిళా పోలీసులను సన్మానం చెశారు. నవభూమి/ కుత్బుల్లాపూర్



# మహిళా శక్తి ప్రపంచానికి చాటి చెప్పాలి కాంగ్రెస్ నాయకురాలు మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ





**కుత్బుల్లాపూర్ - మార్చి 8:(నవభూమి ప్రతినిధి)** జగదీర్ గుట్టలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మహిళా సమైక్య అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మగారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో మహిళా శక్తిని చూపాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అభినందనలు తెలియజేశారు చట్టసభలలో రిజర్వేషన్ అమలు చేయాలని మహిళలపై జరుగుతున్న దాడులను ప్రభుత్వాలు తిప్పి కొట్టాలని అన్నారు తరువాత సికింద్రాబాద్ మహిళా దినోత్సవ సీఎం బహిరంగ సభకు మహిళలు కదిలి వెళ్లారు కార్యక్రమంలో సమైక్య నాయకులు శాంతి ఝాన్సీ సత్యలక్ష్మి సులోచన గడ్డమీది కళావతి లక్ష్మి సత్యలక్ష్మి జయమ్మ ఇతరులు పాల్గొన్నారు

# శ్రావణ్ మెమోరియల్ టోర్నమెంట్ రన్నర్స్‌గా న్యూ స్టార్స్

**రుద్రంపూర్ మార్చి 8 నవభూమి:** కొత్తగూడెం సాధన గ్రౌండ్లో నిర్వహించిన శ్రావణ్ మెమోరియల్ టోర్నమెంట్ రన్నర్స్ గా న్యూ స్టార్స్ టీం నిలిచినది. న్యూ స్టార్ కొత్తగూడెం టీం గుమ్మడి నిశాంత్సి సి. యుగంధర్, కట్టా లక్ష్మణ్, బాల ఎస్ ఆర్ టి, అర్జున్, వర్ధన్, సాయి, రియాజ్, దీవెన్ , అఖిల్, తరుణ్ జోషి,రియాజ్,దిలీప్, విశ్వనాథ్, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు




# మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు

- ఆశా వర్కర్లు , అంగన్వాడి టీచర్స్ స్థానిక మహిళలతో కలిసి పాల్గొన్న కార్పొరేటర్
- కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను వట్టి మాటలతో మోసం చేయడం మానుకోవాలి







**కూకట్‌పల్లి, మార్చి 08, (నవభూమి ప్రతినిధి) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శేరిలింగంపల్లి నియోజకవర్గం లో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో వివేకానంద డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివేకానంద డివిజన్ లో గల మాధవరం నగర్ కమ్యూనిటీ హాల్ లో ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్స్ స్థానిక మహిళలతో కలిసి కార్పొరేటర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వంలో ఆశ వర్కర్లకు పోస్టింగ్ ఇస్తూ వారి వేతవాలని పెంచారన్నారు. అదేవిధంగా అంగన్వాడి టీచర్స్, ఆయాల వేతనాలు పెంచారని గుర్తుచేస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా ఆశా వర్కర్లకు నిశ్చిత వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను వట్టి మాటలతో మోసం చేయడం మానుకొని, మహిళా అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. మహిళలను కోటీశ్వరులు చేస్తామని, ప్రతి మహిళకు 2500, మహిళ విద్యార్థులకి స్కూటీలు ఇస్తామని ఇచ్చిన హామీలను ఈ మహిళా దినోత్సవ సందర్భంగా నెరవేర్చాలని కాంగ్రెస్ పార్టీ ని డిమాండ్ చేశారు

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

- వేడుకల్లో పాల్గొన్న కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్
- రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం సీట్లు మహిళలకు కేటాయిసారు
- ఆశించే స్థాయి నుంచి అవకాశాలను అందిపుచ్చుకొని, ఆకాశమంత ఎత్తుకు ఎదిగిన మహిళలు దేశానికే గర్వకారణం
- పార్టీ కోసం కష్టపడి పని చేస్తే పదవులు వాటి అంతటవే వస్తాయి



**కూకట్‌పల్లి, మార్చి 08, (నవభూమి ప్రతినిధి) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ తో పాటు పలువురు పార్టీ నేతలు, పార్టీ అనుబంధ సంస్థ వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు. వందల మంది మహిళలతో కలిసి ఆయన శనివారం బాలానగర్ లోని పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేయాలి మంచి చేయాలి మంచి జరగాలి అనే దృక్పథంతో పని చేస్తే పార్టీలో పదవులు వాటి అంతటవే వస్తాయన్నారు. అధికారం అవకాశం మగవాళ్ళ నుండి ఆశించే స్థాయి నుంచి అవకాశాలను అందిపుచ్చుకొని, ఆకాశమంత ఎత్తుకు ఎదిగిన మహిళలు దేశానికే గర్వకారణం అని పేర్కొన్నారు. మళ్లీ ఎన్నికలు వచ్చేనాటికి కోటి మంది మహిళలని కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందన్నారు. పార్టీ పదవులు త్వరలోనే అందరికీ వస్తాయన్నారు. కాంగ్రెస్ పార్టీ 42 శాతం సీట్లు బీసీలకు కేటాయించిందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం సీట్లు మహిళలకు కేటాయిస్తామన్నారు. ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని బీసీ కుల గణన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.



## బిసి సంక్షేమ సంఘం మహిళా ప్రధాన కార్యదర్శి శ్రావణి నియామకం



**హైదరాబాద్ - మార్చి 8:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర 'బి సి సంక్షేమ సంఘం' రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి గా పూర్వ మహబూబ్ నగర్, ప్రస్తుత నగరకర్నూల్ జిల్లా కు చెందిన ఎల్. శ్రావణి నియమితులయ్యారు.ఈ మేరకు బి సి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య తన చేతుల మీదుగా శ్రావణి కి 'నియామక పత్రం' అందజేశారు.ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ.. బి సి లు ముఖ్యంగా మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి, అభివృద్ధి లోకి వచ్చి బి సి ల ఆకాంక్షలు నెరవేర్చేలా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఎల్ శ్రావణి మాట్లాడుతూ తనను ఒక మహిళగా గుర్తించి, అధ్యక్షుడు తనపై పెద్ద బాధ్యత ఇచ్చాడని, తనకు ఇచ్చిన బాధ్యత ను ఒక 'పాలమూరు బిడ్డ' గా ముందు ఉంది అందరికి న్యాయం జరిగేలా చూస్తానని తెలియజేసారు. కార్యక్రమంలో నీల వెంకటేష్, జనార్దన్, పగిడాల సుధాకర్, నందగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య, సేవలను అందరూ ఉపయోగించుకోవాలి



**కుత్బుల్లాపూర్ - మార్చి 8:(నవభూమి ప్రతినిధి)** మహిళా దినోత్సవం సందర్భం గా 4 వ డివిజన్ నందు జరిగిన ఉచిత వైద్య శిబిరం ను, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి కోలన్ రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తమ డివిజన్ ప్రజలకు జి సురేంద్ర కుమార్ యాదవ్ వారి మిత్రబృందం ఏర్పాటు చేసిన ఉచిత వైద్యసేవలను వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఇలాంటి ప్రజా సేవలకు తమ మద్దత్తు ఉంటుందని తెలియ చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వెల్ఫేర్ సభ్యులు యుగందర్ రెడ్డి, సుబ్బు, శివ, వెంకట్రావ్, చంద్ర, పవన్, మహమూద్, మహేష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రామారావు, తదితరులను అభినందించారు

## మహిళా ఎస్సైలు, కానిస్టేబుల్‌కు సన్మానం

**కుత్బుల్లాపూర్ - మార్చి 8:(నవభూమి ప్రతినిధి)** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో మహిళా పోలీసుల సేవలను గౌరవిస్తూ వేడుక నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మహిళా సిబ్బందిని సన్మానించి, వారి అంకితభావానికి గుర్తుగా బహుమతులు అందజేశారు. సమాజంలో శాంతి, భద్రతను కాపాడడంలో వారి కృషిని ప్రశంసిస్తూ, పోలీసు విభాగంలో లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడమే ఈ వేడుక లక్ష్యం



# అల్వాల్‌లో ఘనంగా మహిళా దినోత్సవం



**అల్వాల్ , నవభూమి ప్రతినిధి , మార్చ్ 8 :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అల్వాల్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు నిమ్మ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించు కున్నారు. ముఖ్య అతిథిగా మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్, సీనియర్ నాయకుడు చంద్రశేఖర్, సి.ఎల్ యాదగిరి హాజరైనారు. వారు మాట్లాడుతూ స్త్రీలు ఎక్కడైతే పూజించబడతారో అక్కడ దేవతలు ఉంటారని నానుడి. నేటి సమాజంలో సగభాగమైన మహిళా శక్తి వికాసమే జాతీయ అభివృద్ధి అని తెలియపరిచారు. అన్ని రంగాలలో స్త్రీలు రాణించుచున్నారని దేశ అభివృద్ధికి ఆదర్శంగా మారుతున్నారని పేర్కొన్నారు. ఇంటికి పరిమితం కాకుండా రాజకీయ పరిజ్ఞానం పొంది ఎన్నో పదవుల లో రాణించుతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధిక మొత్తంలో మహిళలు పాల్గొన్నారు. ఆల్వాల్ సర్కిల్ మహిళా విభాగం అధ్యక్షురాలు వీనస్ మేరీ, లావణ్య, పద్మ, కవిత, విమల, లక్ష్మి జ్యోతి విజయ రమాదేవి, భాగ్యలక్ష్మి, నిర్మల, నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి కృష్ణ గౌడ్, భాస్కర్ రాజసింహారెడ్డి, నాగేశ్వరరావు, బలవంత రెడ్డి, ఉదయ్ ,జోగిరాజు కేబుల్ శేఖర్ కార్యకర్తలు పాల్గొన్నారు






వెంకటాపురం డివిజన్ లో

135 డివిజన్ వెంకటాపురం లోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి ఆదేశానుసారం స్థానిక కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకున్నారు మహిళలు అన్ని విభాగాలలో ముందు వరుసలో ఉంటున్నారని మగవారి అండదండలు కూడా ఉన్నప్పుడే ముందుకు పోతామని వారు అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో అనిల్ కిషోర్ గౌడ్ ప్రభాకర్ రాజు లోకేష్ మహిళలు వసుంధర ఆషారాణి రమాదేవి కార్యక్రమం పద్మ శ్యామల తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మహిళలకు పెద్దపీట

■ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి



**శామీర్‌పేట, మార్చి 08 (నవభూమి ప్రతినిధి) :** కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మహిళలకు అన్ని రంగాలలో పెద్దపీట వేస్తున్నదని, మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మేడ్చల్ నియోజవర్గం శామీర్‌పేట మండలం అలియాబాద్ గ్రామంలో శామీర్‌పేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి శ్రీఖర్ రెడ్డి అధ్యక్షతన శక్తి అవార్డు సెరోమనీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి విచ్చేసి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించి మహిళ సాధికారత సాధించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ స్ఫూర్తి తో 6 గ్యారంటీలు మహిళలకే కేటాయించారని తెలిపారు. ఇందిరా గాంధీని స్ఫూర్తి గా తీసుకుని మహిళకు రాజకీయంగా, ఆర్థికంగా అన్ని రంగాల్లో ఎదగాలని కోరారు. ఈ సందర్భంగా పలు రంగాల్లో సేవలందిస్తున్న మహిళలను సన్మానించి ప్రశంసా పతాలు అందజేశారు. మహిళా దినోత్సవం సందర్భంగా






కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ పొన్నం తరుణ్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు బొమ్మక్ అజయ్, ఏ బ్లాక్ అధ్యక్షురాలు కోమలత, అసెంబ్లీ అధ్యక్షుడు టి.రాహుల్ యాదవ్, ఉపాధ్యక్షుడు బి. సాయి కిషోర్, మహిళా ఉపాధ్యక్షురాలు సుజాత, గ్రామ అధ్యక్షురాలు రేవతి, ఎన్ఎస్ యూఐ రాష్ట్ర కార్యదర్శి రాహుల్ యాదవ్, స్టేట్ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ సురేష్, మండల్ యూత్ ప్రెసిడెంట్ బండి శ్రీఖర్ రెడ్డి, అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ టి.రాము, మహిళలు పాల్గొన్నారు

# మహిళలను ఘనంగా కాంగ్రెస్ నేత సన్మానించిన వీరబాబు

**కొత్తగూడెం మార్చి 8 నవభూమి ప్రతినిధి:** మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పసుపులేటి వీరబాబు ఆధ్వర్యంలో మహిళలకు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా సమాజంలో సేవలు అందిస్తున్న అలాగే స్వచ్ఛంద కార్యక్రమాల్లో తనవంతు పాత్ర పోషిస్తున్న మల్లెల ఉషారాణి, మునిలా,కొచ్చర్ల కమలా రాణి, మరికొందరు మహిళలను సన్మానించారు. రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి ని స్ఫూర్తిగా తీసుకొని ఇవాళ మహిళలను గౌరవించడం జరిగిందని అన్నారు. రేణుక చౌదరి కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు మహిళలకు గృహహింస మరియు వరకట్నం వేధింపులు చట్టం అనేక చట్టాలను మహిళలకు మేలు చేయడంలో రేణుక చౌదరి పాత్రమరువలేనిది అని అన్నారు. రానున్న కాలంలో మహిళలు రేణుక చౌదరి ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ



సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమల్ల శంకర్, కాంగ్రెస్ పార్టీ ఓ బి సి సెక్రెటరీ మెట్టల సైదుబాబు, ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొప్పుల రమేష్, యువజన కాంగ్రెస్ నాయకులు పవన్ కుమార్ పాల్గొన్నారు.

# జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**కుత్బుల్లాపూర్ - మార్చి 8:(నవభూమి ప్రతినిధి)** జీడిమెట్ల ఫోలీస్ స్టేషన్లో విధులు రాసినటువంటి మహిళా సిబ్బందిని శాలువాతో మెమెండో తో సత్కరించడం జరిగింది అలాగే హౌస్ కీపింగ్ మహిళలకు చీరలతో చీరలు బహుమతిగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళల పట్ల గౌరవంగా మెదలాలని ప్రతి పురుషుడు మహిళలను గౌరవించిన రోజు సమాజంలో శాంతి విరాజిల్లుతుందని ఈ సందర్భంగా జీడిమెట్ల ఇన్స్పెక్టర్ తెలియజేయడం జరిగింది కనకయ్య మాట్లాడుతూ తల్లిగా భార్యగా చెల్లిగా కూతురుగా ఉంటూ ఎన్నో రకాల విధులు నిర్వహిస్తున్నటువంటి మహిళను గౌరవించాల్సిన అవసరం ఎంత అయిందని తెలియజేయడం జరిగింది.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న: కార్పొరేటర్ జగన్



**కుత్బుల్లాపూర్-నవభూమి:** జగద్గిరిగుట్ట డిజైన్ పరిధిలో డివిజన్ మైనార్టీ అధ్యక్షులు ఆజం ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న కార్పొరేటర్ జగన్ తదితరులు,

# పారిశుద్ధ్య మహిళా కార్మికులను ఘనంగా సన్మానించిన వాట్సాప్ గ్రూప్ నిర్వాహకులు

**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మానవసేవే మాధవసేవ అనే వాట్సప్ గ్రూప్ నిర్వాహకుల ఆధ్వర్యంలో మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో పారిశుద్ధ్య పనులు చేసే మహిళా కార్మికులను శనివారం ఘనంగా సన్మానించి బహుమతులను ప్రధానం చేశారు. సభ్యులు కే. లక్ష్మణ్ రావు సహకారంతో, శనివారం మల్కాజిగిరి నియోజకవర్గం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ చౌరస్తాలో జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులకు చీరలు బహూకరించారు. ఈ సందర్భంగా గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు మాట్లాడుతూ సమాజంలో అట్టడుగు స్థాయి లో ఉన్న మహిళలకు కూడా గౌరవం దక్కినప్పుడే నిజమైన మహిళా దినోత్సవం అని అన్నారు. మహిళా దినోత్సవము అంటే చాలామంది ఉన్నత స్థాయిలో ఉన్న వారిని గుర్తిస్తారని అలా కాకుండా తాము గత ఎనిమిది సంవత్సరాలుగా అట్టడుగులో ఉండి పారిశుద్ధ్య పనులు చేస్తూ పరిసరాలను నిరంతరం కాపాడుతున్న మహిళా కార్మికులను సగౌరవంగా సన్మానిస్తున్నామని రాజు పేర్కొన్నారు. కార్యక్రమంలో మానవసేవే మాధవసేవ వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు, మహమ్మద్ రషీద్, డాక్టర్ సుధాకర్, , మహమ్మద్ జిలాని , శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు.



# కాలనీ అభివృద్ధిలో విష్ట హెూమ్స్ కుటుంబాల ఐక్యత అభినందనీయం

■ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కుషాయిగూడ, మార్చి8,(నవభూమి న్యూస్):** కాలనీ అంతా ఒక మాట ఒక బాటగా కలిసి అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న మోడీ విస్టా హెూమ్స్ కుటుంబాల ఐక్యతను చూస్తే ముచ్చటేస్తుందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం మోడీ విస్టా ఓమ్స్ లో జరిగిన మహిళా దినోత్సవ వేడుక, సీసీటీవీ కెమెరాల ప్రారంభం స్వచ్ఛ కార్యక్రమం లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు.

విస్టా ఓమ్స్ అధ్యక్షులు రాళ్ల బండి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విష్ట హెూమ్స్ లో మంచినీటి బిల్లు సమస్యపై జలమండలి ఎండి అశోక్ రెడ్డి తో తక్షణమే చర్యలు చేపట్టాలని కోరడం జరిగిందని గుర్తు చేశారు. విష్ట కాలనీ గేట్ నుంచి మెయిన్ రోడ్డు సమస్య విషయమై చర్యలు తీసుకుంటానన్నారు. ముఖ్యంగా విస్టా హెూమ్స్ కుటుంబాలకు ఏ చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డి, చర్లపల్లి డివిజన్ కన్టెస్టెడ్ కార్పొరేటర్ నేమూరి మహేష్ గౌడ్, పాండాల శివకుమార్ గౌడ్, గంప కృష్ణ, శ్రీకాంత్ రెడ్డి, జైపాల్ రెడ్డి, వీరబ్రహ్మం, కళ్యాణ్ బోన్ల, జై కృష్ణ, వెంకటేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాప్రా ప్రెస్ క్లబ్ సభ్యత్వం ప్రారంభం

■ జర్నలిస్టులు నియమ నిబద్ధతతో ముందుకు సాగాలి

■ కాప్రా ప్రెస్ క్లబ్ సభ్యులకు ప్రమాద బీమా పథకం



**కాప్రా,మార్చి8,(నవభూమి న్యూస్):** కాప్రా సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్ట్ అందరూ నిజాయితీ నిబద్ధత తో తన వృత్తి ధర్మాన్ని పాటించాలని సీనియర్ పాత్రికేయులు ఎంపల్లి పద్మారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం కాప్రా ప్రెస్ క్లబ్ లో ప్రెస్ క్లబ్ సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ ఎంపల్లి పద్మా రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులందరూ తన వార్తలు ద్వారా ప్రజల చైతన్యవంతం చేయాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారమే పరమావిధిగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. జర్నలిజం అనేది వృత్తి కాదని ఇది సమాజ సేవ అని ఆయన పేర్కొన్నారు. కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పటేల్ నరసింహ యాదవ్, డి. కిరణ్ కుమార్, కోశాధికారి యాట రాజు ఆధ్వర్యంలో 2025 సంవత్సరపు కాప్రా ప్రెస్ క్లబ్ సభ్యత్వాన్ని ప్రారంభించారు. కాప్రా ప్రెస్ క్లబ్ సభ్యత్వమును ఎంపల్లి పద్మా రెడ్డి, బెలిదే అశోక్, గుమ్మడి హరిప్రసాద్, కె. వెంకటేష్ , కీర్తి శ్రీనివాస్, జి. శ్రీనివాసరావు, జి. రోజా రాణి, వి. రామచంద్ర మూర్తి, వి. రవి, గంగి కృష్ణ, పి. దిలీప్ కుమార్, డి. శ్రీనివాసరావు, జి. ఆంజనేయులు, ఎన్. నరేష్ తదితరులు తీసుకున్నారు. ఈ సందర్భంగా కాప్రా ప్రెస్ క్లబ్ సభ్యులకు ప్రమాద బీమా పథకాన్ని త్వరలో అందచేయడం జరుగుతుందని కాప్రా ప్రెస్ క్లబ్ అడ్వైజర్ బెలిదే అశోక్ తెలిపారు. కావున కాప్రా ప్రెస్ క్లబ్ లోని సభ్యులందరూ 2025 సంవత్సరానికి సంబంధించి సభ్యత్వం తీసుకోవాల్సిందిగా బెలిదే అశోక్ కోరారు

# సమాజంలో పురుషుడితో సమానంగా మహిళలూ అన్ని రంగాల్లో రాణిస్తున్నారు

■ బాలానగర్ సిఐ నర్సింహా రాజు

■ స్వీయ రక్షణతో పాటు సామాజిక సేవకు ముందుండాలి

■ మహిళలు చైతన్యవంతులైనప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుంది

■ అన్ని రంగాలలో రాణించినప్పుడే మహిళలకు స్వేచ్ఛ స్వాతంత్రం ఉంటుంది







**కూకట్ పల్లి, మార్చి 08, (నవభూమి ప్రతినిధి) :** నేటి సమాజంలో పురుషుడితో సమానంగా మహిళలూ అన్ని రంగాల్లో రాణిస్తున్నారని బాలానగర్ సిఐ నర్సింహా రాజు హర్షం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం బాలానగర్ పోలీస్ స్టేషన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలానగర్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో సీఐ నర్సింహా రాజు, డిఐ నాగిరెడ్డి ఆధ్వర్యంలో బాలానగర్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న మహిళల సిబ్బందిని ఎస్ఐ సరళ, మహిళా పీసీలు స్వాతి, శ్వేత, అంజలి, అరుణ, నవనీత, మాధవి, చంద్రకళ, శ్రీదేవి, కవితలను సన్మానించి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ స్వీయ రక్షణతో పాటు సామాజిక సేవకు ముందుండాలన్నారు. పోలీసు వ్యవస్థ అనేది ఒక పెద్ద కుటుంభం లాంటిదని అన్నారు. మహిళ సిబ్బందికి ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. మహిళలు చైతన్యవంతులైనప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని అయన పేర్కొన్నారు. మహిళలు ఆర్థిక స్వలంబము అవలంభించి ఆర్థిక అభివృద్ధి సాధించినప్పుడే సమాజంలో గౌరవంతో పాటు తన కుటుంబం కూడా అభివృద్ధి చెందుతుందని..సమాజంలో ఇప్పటికీ మహిళల పట్ల కొన్నిచోట్ల గౌరవం దక్కలేదని, అందుకే మహిళలు అన్ని రంగాలలో రాణించినప్పుడే మహిళలకు స్వేచ్ఛ స్వాతంత్రం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు రాంనారాయణ్, హాజీ మియా, సరళ, వెంకటేశం, వినోద్, ఏఎస్ఐలు ఆంజనేయులు, ప్రభాకర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవం వేడుకలో పాల్గొన్న ఎంపి ఈటల రాజేందర్





**నవభూమి/కుత్బుల్లాపూర్–** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేంద్ర గారితో కలిసి మహిళలను సన్మానించిన కుత్బుల్లాపూర్ భారతీయ జనతా పార్టీ నాయకులు.

# మహిళా దినోత్సవం సందర్భంగా శానిటేషన్ మహిళల వైద్య శిబిరం








**కుత్బుల్లాపూర్ – మార్చి 8: (నవభూమి ప్రతినిధి)–** మహిళా దినోత్సవం సందర్భంగా కొంపల్లి మునిసిపల్ కార్యాలయం వద్ద శానిటేషన్ సిబ్బంది కీ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ పాల్గొన్నారు

# పీడత ,అణిచివేత, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరు

- శ్రామిక మహిళ అంతర్జాతీయ దినోత్సవం
- ఎం చంద్రశేఖర్ సిఐ టియు జిల్లా నాయకులు



**కుత్బుల్లాపూర్ – మార్చి 8:(నవభూమి ప్రతినిధి)** అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం పురస్కరించుకుని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి మున్సిపల్ వార్డు ఆఫీసు వద్ద సిఐటియు ఆధ్వర్యంలో శ్రామిక మహిళ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.గత 20 సంవత్సరాలుగా పారిశుధ్య కార్మికురాలుగా పనిచేస్తున్న నీరుడి రత్నమ్మ సేవలు శ్రమకు గౌరవంగా పూలమాలతో శాలువా కప్పి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎమ్ చంద్రశేఖర్, మున్సిపల్ యూనియన్ కార్యదర్శి ఎన్ ఎల్లమ్మ మాట్లాడుతూ గత ఎంతో కాలంగా పాలకవర్గాలు అంతర్జాతీయ మహిళ దినోత్సవం ఒక ఉత్సవంగా నిర్వహిస్తున్నారన్నారు. వాస్తవానికి 1908 సంవత్సరంలో అమెరికా నగరంలో న్యూయార్క్ సిటీలో మహిళా కార్మికులు 16 గంటల పని దినానికి పీడనకు వ్యతిరేకంగా, సమానమైన పనికి సమాన వేతనం కావాలని, స్త్రీలకు ఓటు వేసే హక్కు కల్పించాలని, స్వేచ్ఛ స్వాతంత్రాల కోసం వేల మంది మహిళా కార్మికులు పాలకులు పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా కదం తొక్కారన్నారు. తర్వాత అనేక దేశాలలో అదే స్ఫూర్తితో శ్రామిక మహిళా దినోత్సవం జరపటం ప్రారంభమైందన్నారు. 1911 వ సంవత్సరం నుండి అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం గా జరపాలని ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ వర్కింగ్ ఉమెన్ సదస్సులో ఏకగ్రీవంగా నిర్ణయించడం జరిగిందన్నారు. 1917లో రష్యాలో మహిళలు ఆహారం మరియు శాంతి కోసం ఓటు హక్కును సంపాదించడం కోసం ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి సాధించారన్నారు. తర్వాత కాలంలో మన దేశంలో అనేక సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా బాల్యవివాహాలు సతీసహగమనం లాంటి దురాచారాలకు వ్యతిరేకంగా అనేకమంది పోరాడారు అన్నారు. సావిత్రిబాయి పూలే, జ్యోతిరావు బాపూలే, రాజా రామ్మోహన్ రాయ్, కందుకూరి వీరేశలింగం, ఈశ్వర్ చంద్ర విద్యాసాగర్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ వంటి ఎందరో మహానుభావులు స్త్రీ అభ్యున్నతి కోసం పాటుపడ్డారన్నారు. సమాజంలో సంపద సృష్టించటానికి కీలకంగా మహిళలు ఉత్పత్తిలో పనిచేస్తూ, అదేవిధంగా ఇంటిలో భర్తలు సంపద సృష్టిలో పాల్గొనటానికి సకల సదుపాయాలు సమకూర్చి మరియు పిల్లల యొక్క విద్యాభివృద్ధి కోసం పనిచేసే తల్లుల యొక్క పాత్ర సమాజాభివృద్ధికి దేశ అభివృద్ధికి కీలకమైంది అన్నారు.





సామాజిక మార్పుకు ప్రధానము విద్య అన్నారు. విద్యను ప్రతి ఒక్కరూ పొందే విధంగా కుటుంబం మరియు సమాజం, ప్రభుత్వాలు బాధ్యత వహించాలన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు తన కాళ్ళ మీద తను నిలబడే విధంగా చేయగలిగిన శక్తివంతురాలు స్త్రీయే అన్నారు. కావున మహిళల యొక్క హక్కుల కోసం మరియు వరకట్న పీడనకు సమాజంలో ఉన్న దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని తెలియజేశారు. సన్మాన కార్యక్రమంలో నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ ఎస్సీ సెల్ కన్వీనర్ భూపాల్ గారు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కె.లక్ష్మి , వెంకటయ్య, టి శ్రీనివాస్ ,జి నాగరాజు ,ఎన్. దుర్గయ్య, యాదయ్య ,మౌనిక , జి .సింహాచలం ,ఆర్ సువర్ణ జి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

లిజగిత్యాల జిల్లాలో ఆశ వర్కర్ పై అత్యాచార ఘటనకు నిరసన.

బాచుపల్లి మండల సిఐటియు ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లాలో ఆశ వర్కర్ పై అత్యాచార ఘటనను నిరసిస్తూ బాచుపల్లి ఎమ్మార్వో ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఏం చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఈ ఘటనకు బాధ్యులైన నిందితులను వెంటనే అరెస్టు చేసి చట్టపరంగా శిక్షించాలన్నారు. దళిత మహిళా ఆశ వర్కర్ పై అత్యాచారం చేసిన వ్యక్తిపై ఎస్సీ ఎస్టీ అత్యాచార చట్టం క్రింద యేసు నమోదు ఆశ వర్కర్ కుటుంబానికి అట్రాసిటీ అత్యాచార చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలన్నారు మహిళలపై దాడులు అత్యాచారాలను వ్యతిరేకించాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన పోలీసు అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు.పని ప్రదేశాల్లో మహిళ కార్మికులు, ఉద్యోగులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వందే అన్నారు. అత్యాచారానికి గురైన ఆశ వర్కర్ కు తగిన న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళల పట్ల రక్షణ వ్యవస్థకు ప్రత్యేకమైన రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.

# నియో స్కాలర్స్ - స్కోలా కిడ్స్ ఆన్యువల్ డే వేడుకలు









**కుత్బుల్లాపూర్ – మార్చి 8:(నవభూమి ప్రతినిధి)–** జీడిమెట్ల డివిజన్ పరిధిలోని గోదావరి హోమ్స్ లోని టీఎన్ఆర్ గార్డెన్స్ నందు నిర్వహించిన నియో స్కాలర్స్ స్కోలా కిడ్స్ ఆన్యువల్ డే వేడుకల కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సంధర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.పిల్లలను విద్యలోనే కాకుండా వారికి ఆసక్తి ఉన్న రంగాలలో ప్రోత్సహించినట్లైతే ఎన్నో అద్భుతాలు, ప్రఖ్యాతులను సాధిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, నరేందర్ రెడ్డి, తోకల నాగేష్, సమ్మయ్య నేత, స్థానిక నియోజకవర్గ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, నియో స్కాలర్స్ స్కోలా కిడ్స్ డైరెక్టర్లు నాగదీప్ గౌడ్, కృష్ణ తేజ్, అకాడమిక్ అడ్వైజర్ చక్రి, ఉపాధ్యాయ, ఉపాధ్యాయునిలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్‌లో థింక్ రూమ్ డే - మూడో రోజు వేడుకలు ఘనంగా

**హైదరాబాద్, దిల్‌సుఖ్‌నగర్ మార్చి 08, (నవభూమి ప్రతినిధి) :** లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్, దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్‌లో థింక్ రూమ్ డే మూడవ రోజు వేడుకలు ఉత్సాహభరితంగా జరిగాయి. రెండవ తరగతి విద్యార్థులు తమ అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు.

కూచిపూడి పుష్పాంజలి నృత్యంతో వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా, పాఠశాల చైర్‌పర్సన్ డాక్టర్ లయన్ కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి గారు తల్లిదండ్రులకు పిల్లల టాలెంట్‌ను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని వివరించారు.

**సైన్స్ ప్రదర్శన వివిధ రకాల ఇళ్లపై అవగాహన**

సైన్స్ విభాగంలో, "టైప్స్ ఆఫ్ హౌసెస్" అనే అంశంపై విద్యార్థులు ప్రదర్శన ఇచ్చారు. బోట్ హౌస్, పక్క హౌస్, కచ్చా హౌస్, ఇగ్లూ వంటి ఇళ్ల గురించి వివరించడంతో పాటు, మోడల్ హౌస్‌లతో ఆకర్షణీయమైన ప్రదర్శన అందించారు.

**గణిత శాస్త్రం మెజర్మెంట్ పై ప్రాక్టికల్ లెర్నింగ్**

గణిత శాస్త్రంలో మెజర్మెంట్ ఎలా చేయాలి అనే అంశాన్ని ఆక్టివిటీ బేస్డ్ లెర్నింగ్ ద్వారా విద్యార్థులు ప్రదర్శించారు. కిలోగ్రామ్స్ కొలవడం, బేసిక్ రూల్స్ ఆఫ్ మెజర్మెంట్స్ గురించి మోడల్స్ ద్వారా వివరించారు.

**ఇంగ్లీష్ ప్రదర్శన లోటస్ జూ నీతికథలు**

ఇంగ్లీష్ విభాగంలో "లోటస్ జూ" ఏర్పాటు చేశారు. విద్యార్థులు నెమలి, రామచిలుక, హంస, కాకి వేషధారణలో ప్రదర్శన ఇచ్చి, "ఎవరినీ ఇతరులతో పోల్చుకోవద్దు" అనే నీతిని అందించారు. విద్యార్థుల అభినయానికి, సందేశాత్మక ప్రదర్శనకు హాజరైనవారు ముగ్ధులయ్యారు.

ఈ సందర్భంగా, చైర్‌పర్సన్ గారు తల్లిదండ్రులతో మాట్లాడుతూ, పిల్లలు స్వయంగా టైం టేబుల్ రూపొందించుకునే అలవాటు పెంచుకోవాలని సూచించారు. తమ పనులను స్వయంగా నిర్వహించేలా వారిని ప్రోత్సహించాలని వివరించారు.

**అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, లోటస్ అమ్మల సమక్షంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా, పాఠశాల డైరెక్టర్ మిసెస్ మంజులరాణి మాట్లాడుతూ, విద్యార్థుల ప్రతిభను అభినందించడంతో పాటు, వారిని ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యాబోధనలో కొత్త పద్ధతులను అవలంబిస్తున్న ఉపాధ్యాయులను కూడా అభినందించారు.

ఈ థింక్ రూమ్ డే వేడుకలు విద్యార్థులకు ప్రాక్టికల్ లెర్నింగ్‌పై అవగాహన పెంచేలా ఉండటమే కాక, వారి సృజనాత్మకతను పెంపొందించేలా విజయవంతంగా నిర్వహించబడ్డాయి





## బ్రహ్మోత్సవాల గోడ పత్రిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

**అన్నపురెడ్డిపల్లి మర్చి 8 నవభూమి:** మండల కేంద్రములో వేసి ఉన్న శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల గోడ పత్రికని శనివారం నాడు ఎమ్మెల్యే జరే ఆదినారాయణ ఫారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు కార్యకర్తలు, దేవస్థానం సిబ్బంది భక్తులు పాల్గొన్నారు

## కుటుంబ భారం, సమాజ భారాన్ని మోయగలిగే శక్తి మహిళలకు ఉంటుంది

■ బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్



**కూకట్‌పల్లి, మార్చి 08, (నవభూమి ప్రతినిధి) :** కుటుంబ భారం, సమాజ భారాన్ని మోయగలిగే శక్తి మహిళలకు ఉంటుందని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ లో ఫస్ట్ ఫేజ్, దీన్ దయాల్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం ముందు మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎన్వైకే సభ్యులు కుమార్ యాదవ్ కాలనీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఎత్తరి రమేష్, కుమారచారి, పారిశుద్ధ మహిళా కార్మికులు,ఆరోగ్య సిబ్బంది, కమిటీ సభ్యులు హాజరయ్యారు. వారితో కలిసి కేక్ కట్ చేసి, మహిళలకు సన్మానం చేసి మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ ముందుగా మహిళా లోకానికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పారిశుద్ధ కార్మికులు అర్ధరాత్రి నుండే వీధుల్లో తిరుగుతూ రోడ్లన్నీశుభ్రం చేసి పరిసరాలను అందంగా తయారు చేయడానికి చేసే త్యాగాలు గొప్పవని అన్నారు. ఆరోగ్య సిబ్బంది గల్లి గల్లి తిరుగుతూ ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడానికి నిరంతరం కృషి చేస్తారని అన్నారు. మహిళలకు భూదేవికి ఉన్నంత సహనం ఉంటుందన్నారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత మహిళలు అన్ని రంగాల్లో పురోగతిని సాధిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ కోశాధికారి లక్ష్మి, సంస్కృతిక కార్యదర్శి హేమలత, రఘు, సునీల్ గౌడ్, శంకర్,శాస్త్రి, ఆరోగ్య సెంటర్ ఇంచార్జ్ లు శశికళ,గుణవతి, ఆరోగ్య సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సమష్టి ఉద్యమాలతోనే మహిళా చట్టాలు, హక్కులు కాపాడుకోవాలి

■ సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా


■ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం






**కొత్తగూడెం మార్చి 8 నవభూమి ప్రతినిధి:** సమిష్టి ఉద్యమాలతోనే మహిళలకు, మహిళా చట్టాలు, హక్కులను పరిరక్షించుకోవాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా సమితి ఆద్వర్యంలో చుంచుపల్లి మండల సిపిఐ కార్యాలయం రజబ్ అలీ భవన్లో శనివారం ప్రపంచ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత కేక్ ను కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటైన మహిళా సదస్సులో సాబీర్ పాషా మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో నాటి నుంచి నేటి వరకు పాలకులు మహిళల అభ్యున్నతికి చేసింది శూన్యమన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులు, అఘాయిత్యాలను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలని అనాదిగా పోరాడుతున్నా నేటికి అమలుకు నోచుకోవడం లేదన్నారు. రోజురోజుకు మహిళలపూ దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నా వీటిని అరికట్టేందుకు ఉన్న చట్టాలను ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. బ్రూణ హత్యలు, ఆడపిల్లల అమ్మకాలు, హింస, వివక్షత వంటి దుశ్చర్యలను అరికట్టేందుకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమాజంలో స్త్రీకి సంపూర్ణ గౌరవం దక్కినపుడు, చట్టాలను పకడ్బందీగా అమలు చేసినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని, ఆదిశగా ప్రభుత్వాల చర్యలు చేట్టాలని లేనిపక్షంలో మహిళల ఆగ్రహాన్ని చవిచూడకతప్పదని హెచ్చరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని చాలా దేశాల్లో శ్రామిక మహిళల పోరాట దినంగా జరుపుకుంటారని గుర్తు చేశారు. అన్యాయానికి గురవుతున్న మహళలను చేరదీసి వారికి దక్కేవరకు మహిళా సమాఖ్య కృషి చేయాలనీ సూచించారు. అనంతరం వివిధరంగాల్లో సేవలందిస్తున్న పలువురు మహిళా ప్రముఖులను మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి ప్రోత్సహించారు. అనంతరం దిశ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పిఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన ఉత్సవాల్లో పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి, సిపిఐ జిల్లా నాయకులూ సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, సమాఖ్య జిల్లా నాయకులు బారిగేలా సంపూర్ణ, రత్న కుమారి, మామిడాల ధనలక్ష్మి, కూరపాటి విజయలక్ష్మి, మునిగడప పద్మ, మేదిని లక్ష్మి, ధారా లక్ష్మి, భాగ్యలక్ష్మి, నిర్మల, గోనె మణి, పల్నాటి వీణ, షహీన్ గారు, షమీన, పోలమూరి ధనలక్ష్మి, శాంతి, కైసర్ తదితరులు పాల్గొన్నారు.

## బాబూ క్యాంప్ పాఠశాలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**కొత్తగూడెం మార్చి 8 నవభూమి ప్రతినిధి:**-ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా బాబూ క్యాంప్ ఉన్నత పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయులు నీరజ అధ్యక్షతన ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మొక్కల రాజశేఖర్ పాల్గొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మహిళలు ఆనేక రంగాలలో ఉన్నత పదవులు నందు పనిచేస్తున్నారని, సాధికారత, సమానత్వం, అభివృద్ధినీ సాధించేందుకు మహిళలు మరింతగా రాణించాలన్నారు. హెచ్ ఎం నీరజ మాట్లడుతూ మహిళలు, బాలికలు, పసి పిల్లలపై జరుగుతున్న అనేక అమానుషపు హింస దాడులను ప్రభుత్వాలు అరికట్టాలని, చట్టాలను కఠినతరంగా రూపొందించి అమలు చేయాలని అన్నారు. మహిళలు సంఘటితంగా ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల లో పనిచేస్తున్న 16 మంది మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో, స్వీట్ బాక్సులు, పెన్నులు, గులాబీ మొక్కలను ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చందర్ రావు, దస్తగిరి, వెంకటేశ్వర్లు, భీమా, మహిళా ఉపాధ్యాయులు సునందిని, రమాదేవి, సౌందర్య, సరోజినీ, పుష్పరాణి, సీత, సాలుకు, శైలజ, వెంకట లక్ష్మీ, తిరుపతి, స్టెల్లా, సత్యవేణి, సింధు, నాగమణి లు పాల్గొన్నారు

